గడియారం ఐదు గంటలు కొట్టి అరగంట దాటింది. కాని తాలూకా ఆఫీసులో ఉద్యోగులెవరూ కదిలే ప్రయత్నంలో లేరు. అది రోజూవారి కలవాటే! రూల్స్ ప్రకారం అయిదుంపావు వరకే డ్యూటీ అయినా, అది తాలూకా ఆఫీసు కనుక మరో గంటసేపు వుండితీరవలసిందే. అది కాదనే ధైర్యం ఆ ఆఫీసులో ఎవ్వరికి లేదు. రోజూ సాయంత్రం ఆరున్నర వరకూ, ఫైళ్ళమధ్య వుండి, ఆఫీసే తన లోకమనుకొనే సుబ్బారావు తలకాయ ఫైళ్ళమధ్యే వున్నా, అతని మనసు మాత్రం ఆఫీసు దాటిపోతోంది. అతని కళ్ళు గడియారంవంక పదే పదే చూస్తున్నాయి. వ్రాస్తున్న కలం వేగం క్రమ క్రమంగా తగ్గుతూ, ముందుకు సాగడంలేదు. చొక్కా జేబులో వున్న రెండు రూపాయల నోటును మరోసారి తడుముకున్నాడు. అలా ఆ నోటును తడిమినప్పుడల్లా, అతని చేతులు వణికి, వ్రాసే కాగితంమీద కొట్టివేతలు పెరుగుతున్నాయ్ సుబ్బారావుకి ఆఫీసు ఓ 'బందిఖానా'లా, తను ఓ 'ఖైదీ'లా, ఆ బందిఖానాలోంచి బయటకు పారిపోవాలని, అనిపిస్తోంది. అలా అనిపించటానికి కారణం లేకపోలేదు. ఆరోజు ఉదయం ఆఫీసుకు వచ్చేటప్పుడు, ''ఏమండీ, బియ్యం నిండుకున్నాయ్. కనీసం సాయంకాలానికికూడా లేవు. సాయంత్రం ఆఫీసు నుండి వచ్చేటప్పుడు పట్టండి!'' అంది సుబ్బారావు శ్రీమతి.

# కత్తి

గోవింద్



తెప్పించుకో" అన్నాడు.

"ఆఁ! అదీ అయ్యింది. నిన్ననే పంపించాను. ఇప్పటికే బోల్డు అప్పు పేరుకుపోయింది. అది తీరిస్తేనేకాని యివ్వను పొమ్మన్నాడట."

సుబ్బారావు మాట్లాడకుండా వీధిలోకి వచ్చేశాడు. ఉదయం ఆఫీసులో కూర్చున్నాడన్న మాటే గాని, శ్రీమతి చెప్పిన మాటలే గుర్తుకు వస్తున్నాయి.

'పదకొండు' అవుతుండగా ఎవరో ముసలాయన సుబ్బారావు దగ్గరకు వచ్చి, "ఏమండీ, పంచదార కార్డు పోయింది. కొత్తదానికోసం అప్లికేషన్ పెట్టాను. దాని సంగతి కాస్త చూసిపెట్టరూ!" అన్నాడు.

"ఏ వార్డు"

"ఇరవై రెండవ వార్డండీ. డోర్ నెం. మూడు వందల తొంభై రెండు."

"కొత్త కార్డుకు కొంత టైమ్ పడుతుంది. రెండ్రోజులు ఆగి కనిపించండి." ఫైల్సులో తల దూరుస్తూ అన్నాడు.

"అబ్బే! అంత మాటనకండి. మీరు తలుచుకుంటే పావుగంటలో కొత్త కార్డు యిప్పించలేరూ. అయ్యా! మీ ఋణం వుంచుకోనులేండి" అంటూ నలిగిన రెండు రూపాయల నోటు ఒకటి చేతిలో యిరికించి వెళ్లిపోయాడు.

"ఏవండోయ్!" అని పిలవబోయిన సుబ్బారావు మాట అతని నోట్లోనే వుండిపోయింది, ఉదయం శ్రీమతి అన్న మాటలు గుర్తొచ్చి.

అటూ యిటూ చూసి ఎవరూ చూడకుండా జేబులో పెట్టుకున్నాడు. 'ఈ నోటుతో ఈ రోజు గడచిపోతుంది' తృప్తిగా అనుకున్నాడు. కాని అప్పట్నుంచే మరో భయం మొదలయింది, తను ఆ నోటు తీసుకోవటం ఎవరైనా చూసారేమోనని. సుబ్బారావుకు లంచం తీసుకోవటం యిదే మొదటి సారి. లంచం తీసుకొనే అవకాశం లేకకాదు. ఇష్టం లేక. ఆరోజు మధ్యాహ్నం 'లంచ్'లో మంచినీళ్లతో కడుపు నింపుకున్నాడు.

అప్పట్నించీ సుబ్బారావుకి ఆఫీసులో కూర్చోవాలంటే భయంగా వుంది. అరున్నర అవగానే గబగబా ఫైళ్ళన్నీ సర్దేసి, ఆఫీసులోంచి బయట పడ్డాడు. 'పంజరం'లోంచి బయటపడ్డ చిలకలా ఫీలయ్యాడు సుబ్బారావ్. అయినా అతని మనస్సులో బెరుకుతనం మాత్రం యింకా తగ్గలేదు. తన సైకిలెక్కి బయల్దేరాడు యింటికి.

"తనిలా లంచం తీసుకోవటానికి కారణం తన పేదరికమేగా. ఛీ! ఎంతకు దిగజారిపోతున్నాను" అతను మనస్సులోనే విలపించాడు.

ఎంతో కాలంనుంచి ఆయిల్ లేని సైకిలు, ఓసారి కీర్రుమని మూలిగింది.

అరిగిపోయిన చైనుతో ఆ సైకిలు కుంటి ఎద్దులా ముందుకు కదలలేక కదులుతోంది.

సుబ్బారావు ఆలోచనలు పరి పరి విధాలా పోతున్నాయ్.

తను ఆ డబ్బు తీసుకోవటం ఎవరైనా చూశారేమో! ఆఫీసరుకు తెలిసిపోతుందేమో! అలా తెలిస్తే, తన ఉద్యోగం పోతే... కేవలం ఈ ఉద్యోగం తుంది? ఆలోచిస్తున్న సుబ్బారావు సైకిలు ముందుకు కదలకపోవటంతో ఈ లోకంలోకి వచ్చాడు. బాగా చీకటిపడివుంది. ఓ కానిస్టేబుల్ సైకిల్ హేండిల్ మీద ఓ చెయ్యి వేసి, కదలకుండా, ముందు చక్రానికి ఓ కాలు అడ్డం పెట్టివున్నాడు.

"లైటు లేకుండా సైకిలు తొక్కుతున్నావే! సెంటర్లో శిలావిగ్రహంలా నిలబడ్డానే కనీసం నన్ను చూసైనా దిగక్కర్లా! పోలీసులంటే మరీ లోకువైపోతుంది. ఇదిగో! సైకిలా కిళ్లీషాపు దగ్గర పెట్టి బుధవారం కోర్టుకు రా" అన్నాడు కానిస్టేబుల్ గుడ్లు మిటకరించి చూస్తూ.

"పొరపాటయిపోయింది. ఏదో ఆలోచిస్తూ, చీకటి పడిందన్న సంగతే గమనించలేదు. ఈసారి కొదిలేయండి. ఇంకెప్పుడూ యిలా అజాగ్రత్తగా వుండను." అర్థించాడు సుబ్బారావు.

"నీ కబుర్లు కట్టిపెట్టవయ్యా! నీ యిష్టమొచ్చినట్లు ఆలోచించుకోవడానికి రోడ్డు మీ ఇల్లూ కాదూ, సైకిలు మీ పందిరిమంచమూ కాదు. అనవసరంగా గొడవ చేయక, సైకిలు అక్కడ పెట్టి వెళ్ళు" అన్నాడు కానిస్టేబుల్.

అంతకంటే చేసేదేమిలేక 'సరే మీ యిష్టం' అని సైకిల్ స్టాండు వెయ్యబోతుంటే, కానిస్టేబుల్ అటూ ఇటూ చూసి,

"ఆ కోర్టు గొడవలు నీవేం పడతావుగాని, ఓ ఐదు రూపాయలు యిచ్చి సైకిలు తీసుకువెళ్ళు."

"ఐదు రూపాయలే!"

"ఊరికే కాదు లేవయ్యా. ఐదు లాటరీ టిక్కెట్లు తీసుకో."

"ఐదు రూపాయలు నాదగ్గర లేవండి."

"ముందు ప్రతి ఒక్కడూ ఈమాటే చెబుతాడు. నీ దగ్గర డబ్బులున్నాయో లేవో నాకు ఆమాత్రం తెలీదా!"

"మీరు నమ్మితే నమ్మండి, లేకపోతే లేదు. నా దగ్గర రెండు రూపాయలు మాత్రం వున్నాయి. చెయ్యలేను."

"రెండు రూపాయలా! సర్లే తగలడు" అని విసుక్కుంటూ, రెండు లాటరీ టిక్కెట్లు సుబ్బారావు కిచ్చి, టిక్కెట్లు నెంబరు, సుబ్బారావు అడ్రస్ ఓ పుస్తకంలో ఎక్కించుకున్నాడు.

"కానిస్టేబుల్‌గారూ, నే తెలీక అడుగుతా, మీరు లాటరీ టిక్కెట్ల ఏజెంటుకూడానా?"

"దీనికన్నా అదే నయంలే, ఈ టిక్కెట్లు వందలకొద్దీ గవర్నమెంటువాళ్ళు మా కంటగట్టి, వీటిని మీ కంటగట్టమన్నారు. అన్ని టిక్కెట్లు అమ్మకపోతే పెద్దవాళ్ళదగ్గర మాకు తిట్లు. ఇలా వున్నాయి మా బ్రతుకులు. ఇలా ఈ లాటరీ టిక్కెట్లు అమ్ముతూపోతే, కొన్ని రోజులకు నాకే అనుమానం వచ్చేట్టువుంది. నేను బీటు కానిస్టేబుల్‌నా, లాటరీ టిక్కెట్ల ఏజంటునా, అని."

సైకిలు తీసుకొని ముందుకు నడిచాడు సుబ్బారావు. లాటరీ టిక్కెట్లు వైపోసారి చూసి, "తను అన్యాయంగా సంపాదించింది అన్యాయంగానే పోయింది" అనుకున్నాడు.


లాటరీ టిక్కెట్లు ఇంట్లో డ్రాయరు సొరుగులో దూరాయి.

ఆ రోజు రాత్రి సుబ్బారావు ఇంటి 'పొయ్యి'లో పిల్లి నిద్రపోయింది.

పది రోజులు గడిచాయి. ఈ పది రోజుల్లో సుబ్బారావు ఇంట్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇంట్లో ఇత్తడిసామాను, వగైరాలు మార్వాడి కొట్లోకి మారాయి. పిల్లల ప్రాణాలు కళ్ళల్లోకి చేరాయి.

ఈ పరిస్థితిని భరించలేని సుబ్బారావు పుయ్యూరులో తన తండ్రి మిగిల్చిన అర ఎకరం పొలం అమ్మటానికి బయలుదేరాడు.

* * *



## కల్తీ

ఆం. ట. స. బస్స్టాండులో టక్కెట్ల కోసం 'క్యూ'లో నిలబడ్డ సుబ్బారావు, "కళ్ళు లేవు బాబు! ఓ పైసా ధర్మం చేయండి, అన్నం తిని రెండ్రోజులయింది" అని అడుక్కొనే యిద్దరు పిల్లలను చూసి అదిరిపోయాడు. వాళ్ళు... వాళ్ళు సుబ్బారావు కన్నబిడ్డలే! బుజ్జీ, సీను. కళ్ళు మూసుకొని అంధత్వం నటిస్తున్న వాళ్ళు, సుబ్బారావును గమనించనేలేదు.

సుబ్బారావు రక్తం స్తంభించింది. హృదయం బాధతో మూలిగింది. ముందుకు చాచిన ఆ పసి చేతిలో ఓ రూపాయ పెట్టి, తల వంచుకొని టిక్కెట్టు తీసుకొని బస్సెక్కాడు. బస్సు కదిలింది. ఆలోచనలు మెదడును 'కుమ్మరి పురుగు'ల్లా తొలిచి వేస్తున్నాయి.

"తన కన్న పిల్లలు అడుక్కుంటూ వుంటే, తను చూసికూడా, చూడనట్టే ఎందుకు వచ్చేశాడు? నాలుగు తన్ని ఇంటికి పంపించక."

ఏమూలో దాగివున్న అభిమానం బుసలు కొట్టింది.

"వాళ్ళ ఆ విధంగానైనా కడుపు నింపుకుంటున్నారు. తను వాళ్ళను ఇంటికి తీసుకువెళ్ళి, అన్నం పెట్టలేడు. వాళ్ళ ఆకలిచావులు చావవలసిందేగా" మనస్సు పరిస్థితిని గుర్తుచేసింది.

"అవును ఆ చావే వస్తే, ఇక ఆకలేముంది? ఆ చావును నేను కొనలేనా! ఎందుకు కొనలేను? కొనగలను. తన సంసారానికి మరణమే శరణ్యం! 'మరణమే శరణ్యం!' ఓ నిర్ణయానికి వచ్చి తృప్తిగా నిట్టూర్చాడు. సుబ్బారావు ఒకసారి జేబు చూసుకున్నాడు. రెండు పది రూపాయల నోట్లు, కొంత చిల్లర వుంది. తన భార్య మంగళ సూత్రాలు కళ్ళముందు మెదిలాయి. అవి మార్వాడికొట్లో ఏ రూపంలో వున్నాయో! భారంగా నిట్టూర్చాడు.

"ఈ బాధలకు పరిష్కారం మరణం ఒక్కటే!" మరోసారి అనుకున్నాడు

ఎంతో కష్టంమీద ఎనిమిది వందల రూపాయలకుపొలం అమ్మేశాడు. ఆ డబ్బుతో ఇంట్లో అందరికి కొత్త బట్టలు కొన్నాడు. మంచి ఏ.సి. హోటల్లో భోజనం పెట్టించాడు. వాళ్ళ వద్దనేవరకు స్వీట్స్ తినిపించాడు. ఆ రోజు సాయంత్రం అందరిని సినిమాకు హైక్లాసుకు తీసుకువెళ్ళాడు ఆరోజు పిల్లల ఆనందానికి, పెళ్ళాం ఆశ్చర్యానికి అంతు లేదు. అప్పటికీ సుబ్బారావు భార్య చాలాసార్లు అడిగింది, 'ఈ నడమంత్రపుసిరి ఏమిట'ని.

"అదంతా నీకెందుకే, మనం బతికున్నంత వరకు దేనికి లోటు లేదు. చాలా!" అంటూ సర్దేశాడు సుబ్బారావు.

సినిమా అయిపోగానే అందరిని టాక్సీలో ఇంటికి పంపించి, ఆరు డజన్ల నిద్ర మాత్రలు ప్రిస్క్రిప్షన్ లేకుండానే కొన్నాడు, ఎక్కువ డబ్బిచ్చి.

ఇంట్లో అందరికి ఆ మాత్రలిచ్చాడు వేసుకోమని. సుబ్బారావు శ్రీమతి "ఏమిటీ మాత్రలు?" అని అనుమానం వెలిబుచ్చక ముందే అన్నాడు సుబ్బారావు "ఎన్నో రోజుల తరువాత స్వీట్స్ అవీ ఎక్కువగా తిన్నాంగా, ఏ కడుపునెప్పి వస్తుందో అని ముందు జాగ్రత్తకోసం ఈ మాత్రలు వేసుకోమన్నారు, డాక్టరుగారు" అని.

అందరు మాత్రలు వేసుకొని అరగంటలో నిద్రపోయారు. నిద్రపోతున్నవాళ్ళను సుబ్బారావు ఆప్యాయంగా చూశాడు. అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి, 'ఇదే చివరి చూపు' అనిపించి.

చివరి సారిగా అందరిని మరోసారి చూసి, మిగిలిన పధ్నాలుగు మాత్రలు వేసుకొని, పడక కుర్చీలో పడుకొని కళ్ళు మూసుకున్నాడు.

"ఇక తనకు పేదరికం లేదు. ఆకలి లేదు. ఆలోచన లేదు. బంధాలు లేవు. అనుబంధాలు లేవు ఏ 'బాదరబందీ' లేదు." తృప్తిగా నిట్టూర్చాడు. కొంతసేపటికి నిద్రలోకి జారిపోయాడు.

టక్!... టక్... మని తలుపు శబ్దం కావటంతో మెలుకువ వచ్చి కళ్ళు తెరిచి చూశాడు. తనింకా బతికేవున్నాడు. అతని ఆశ్చర్యానికి అంతు లేదు. మరోసారి తలుపు శబ్దం అవటంతో లేచి వెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగుండా కానిస్టేబుల్ నిలబడివున్నాడు. అతను తనకు లాటరీ టిక్కెట్టు అంటగట్టినతనే!

"సార్! సార్! మీకు... మీకు... మీకు... లాటరీలో అయిదు... అయిదు లక్షలు వచ్చింది సార్" తడబడుతూ అన్నాడు.

"నిజమా! నాకా?"

"మీకేసార్. కావాలంటే పేపరు చూడండి సార్" అని పేపర్లో క్రింద గీత గీసిన నెంబరు చూపించాడు.

ఆ నెంబరు చూసిన సుబ్బారావు ఒక్కసారిగా గావుకేక పెట్టాడు, 'ఐదు లక్షలు వచ్చాయోచ్' అని.

ఆ అరుపుకు యింట్లో అందరూ లేచారు. "ఓసేయ్ లక్ష్మి! ఈ రోజుతో మనం లక్షాధికారులమే! లాటరీలో ఐదు లక్షలొచ్చాయ్! మా ఆఫీసులో అందరికి చెప్పివస్తానే" అంటూ వీధిలోకి పరిగెత్తాడు, కానిస్టేబుల్ పిలుస్తున్నా, వినకుండా. రోడ్డుపక్కన చచ్చిపడివున్న కుక్కను చూడగానే ఒక్కసారిగా ఆగిపోయాడు. నిద్రమాత్రలు మింగినా, తను చావలేదే! ఎంతసేపు ఆలోచించినా అతనికి సమాధానం దొరకలేదు ఇలా ఆలోచిస్తూ మైన్ రోడ్డు అంతా తిరిగాడు. తను రాత్రి మాత్రలుకొన్న మందులషాపు దగ్గర జనం మూగివుంటే, సుబ్బారావు అక్కడికివెళ్ళి అడిగాడు "విషయంఏమిటని?"

"ఆఁ! ఏముందీ, కల్తీ మందు అమ్ముతున్నాడట! ఈ కొట్లో వున్నవన్నీ కల్తీ మందులేనట. ఈ రోజుల్లో కల్తీ మరీ మామూలయిపోయింది. పట్టుకున్నారు" ఎవరో అన్నారు.

"అయితే, తన కుటుంబాన్ని బ్రతికించింది ఈ కల్తీ మందే అన్నమాట!" సందేహం తీరిన సుబ్బారావు సారీ! లక్షాధికారి సుబ్బారావ్. నవ్వాలనిపించి నవ్వేశాడు.

---

## మగదిక్కు

(23 వ పేజీ తరువాయి)

ఒక్కరే కావచ్చునుకదా! అనుకున్నారట! వయస్సూ, ఒడ్డూ పొడుగూ, కలుపుకోలుతనం, అంతా చూస్తే సాక్షాత్తు భార్యాభర్తలనిపించిందిట! కాని నీ మెడలో మంగళసూత్రం లేకపోయేటప్పటికి కాదని అనుకున్నారట!"

సరోజినికి వెంటనే దేవాలయంలో శివార్చకుడి ఆశీర్వాదం, పార్కులో బావతో ప్రసంగం జ్ఞాపకం వచ్చినై. ఎన్నో భావాలు కదలాడినై.

"అక్కా! మా బావ చినఅగ్రహారం వెళ్ళి భోజనం చేశాడుకదా! బ్రహ్మచారి అని జందేన్ని బట్టి గుర్తించివుంటారుకదా! బావగారు ఈమధ్యకాలంలో గృహస్థు అయాడని ఎల్లా అనుకున్నారు?"

"చెల్లీ! మనకు తెలిసిన వస్తువే! చూస్తే ఒకప్పుడది మరొక విధంగా కన్పిస్తుంది. ఇది కళ్లలో వుండే దోషం. కన్ను చెదరినదని, మళ్ళీ కళ్ళు తుడుచుకు చూస్తాం. మనస్సుకుకూడా అల్లాంటి మాంద్యమే ఒకప్పుడు రావచ్చుకదా!"

"సరే! పోనీలే!"

"సరో! వారు యిలా అన్నారు: 'మన సంసారాన్ని పొత్తు చేయడానికి వారుభయులూ ఒక నాటకీయమైన సన్నివేశాన్ని కల్పించి మనల్ని కలిపారు. అలాంటి ఉపకారం జరుగడానికి మూల కారణం సరోజనమ్మ. మనమామెకు మంచి సలహా యివ్వడం మన విధి.

సరోజినిగారి వయస్సు పెరిగింది. సర్వీసూ పెరుగుతోంది. కాని వివాహంమాత్రం కాలేదు. వివాహం చేసుకోవడానికి ఏ గంధర్వుడో దిగి వస్తాడని ఆశలు పెంచుకోవద్దని నా సలహా. పదిహేను వేలయినా పోస్తేకాని పెళ్ళి కాదు.

ఉద్యోగం వదలి ఇంకొకచోటికి పోనక్కర లేకుండా, కట్నం ఇవ్వక్కరలేకుండా, సంప్రదాయం విషయంలో బోల్తా పడనక్కరలేకుండా, దొరకే వరుడు కావాలంటే సూర్యంగారు ఒక్కరే కన్పిస్తున్నారు.ఆమెఅదృష్టంకొద్దీ అతనికింకా పెళ్ళికాలేదు.

ఇద్దరికీ 'నా' అన్న వాళ్ళెవరూలేరు కనుక, నాకు నువ్వు, నీకు నేను అని అనుకుంటే సరిపోతుంది. మనం సంతోషిస్తాం. ఇది చిత్తశుద్ధితో చెప్పిన సలహా' అని నీకు చెప్పమన్నారు.

మీ బావతోమాత్రం యీ విషయం వారు ఎత్తలేదు. ఆయన తననే సారథ్యం వహించమంటే, అప్పుడు నీవు నిరాకరిస్తే, సూర్యం బాధపడి, నీకు ఏ ఉపకారమూ ఇకముందు చేయడేమో! ఉన్న సత్సంబంధాలు యీ మన సూచనవల్ల ఎందుకు బెడిసిపోవాలి? అనే కారణంచేత ప్రస్తావించలేదట!"

సరోజిని ప్రొన్పడి చూస్తోంది. ఆమెకి అంతా క్రొత్తగావుంది.

"చెల్లీ! నేను చెప్పినది మావారి అభిప్రాయం. వారి సలహా! నేను వారి ఛాయను. మేము చెప్పిన దాంట్లో, నీకు ఏమయినా తేడా వున్నదని అనిపిస్తే, మా సూచన పూర్తిగా మరచిపో! మేము అసలు నీతో ఏమీ చెప్పలేదనే అనుకో! మేము చెప్పినట్లు నువ్వు చెయ్యలేదని మేమేమీ బాధపడము. నీ సాధక బాధకాలు చూసుకోవలసినదానవు నీవే!"

[ఇంకా వుంది]